18 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

మంగళవారం 27 ఆగస్టు 2024 పేజీలు : 8

# నీలిమ ఆస్పత్రి వద్ద భూబాధితుల ఆందోళన



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఆగస్టు, 26): జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తమ భూమిని కబ్జా చేశారని బాధితులు కళ్లెం ప్రభాకర్ రెడ్డి, రాజేష్‌లు ఆరోపిం చారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన నీలిమ ఆస్పత్రి పార్కింగ్ వద్ద బాధితులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడు తుండగా ఆస్పత్రి ప్రతినిధులు అడ్డు కోవడంతో మిగతా 2లో

# హైడ్రా కబ్జాదారులపై కఠినంగా వ్యవహరించాలి

- రోడ్డు కబ్జాను వెంటనే తొలగించి 200 ఫీట్ల రోడ్డు విస్తరించాలి
- తొండుపల్లి 44వ జాతీయ రహదారి పనుల పర్యవేక్షించిన ఎంపీ కొండా
- తొండుపల్లి వద్ద ఇబ్బందిగా ఉన్న సర్వీసు రోడ్డును వెంటనే నిర్మించాలి
- హైడ్రాకు ఎనభై శాతం ప్రజలు మద్దత్తును పలుకుతున్నారు
- పార్టీలకతీతంగా హైడ్రాకు మద్దతు తెలుపుతున్నాం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లిలో 44వ నెంబరు జాతీయ రహదారిపై నిర్మిస్తున్న వంతెన పనుల తీరుతెన్నుపలను చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జాతీయ రహదారి అతారిటీ అధికారులుతొ కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... ఇక్కడ వంతెన నిర్మాణం పనులు జరుగుతున్నాయి దీనివల్ల ఇక్కడ ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ రోడ్డు 200 ఫీట్లు వుండలగా కొందరు ఆక్రమించి కబ్జాచేసి డబ్బాలు వేసుకున్నందు వల్ల రహదారిపై ప్రయాణికులకు వాహన దారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నది. మిగతా 2లో

# హైడ్రాను షాద్‌నగర్‌కు విస్తరించాలి

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 26) : కబ్జాల నుంచి చెరువులను, నాళాలను రక్షించి విపత్తు రహిత భాగ్యనగరంగా ఆవిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)ను తీసుకువచ్చిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ హైడ్రాను షాద్‌నగర్ నియోజకవర్గానికి సైతం విస్తరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైడ్రా కమీషనర్‌గా ఏవి రంగనాథ్ ఆద్వర్యంలో ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతూ చెరువులు, భూములు వంటి వాటిని కబ్జా నుంచి పరిరక్షించేందుకు సంస్థ పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని, దీనిపై ఆయన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి సాహసోపేత నిర్ణయం తీసుకోలేదని, ఈ ఘనత కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. హైడ్రా ఒక స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ అని ఆయన వివరించారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని చెరువులను, నాళాలను, కుంటలను, భూములను ఆక్రమణల నుంచి కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని ఆయన అన్నారు. మిగతా 2లో

# రంగారెడ్డి జిల్లా బిజెపి అడ్డా కావాలి

- ప్రపంచ దేశాలు మెచ్చిన నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ
- రష్యా యుద్ధం జరుగుతున్న వేళ ఉక్రెన్ దేశ అధ్యక్షులను ఆలింగనం చేసుకున్న నాయకుడు నరేంద్ర మోడీ
- పార్లమెంటు ఎన్నికల్లో పనిచేసిన మాదిరి నాయకులు, కార్యకర్తలు పనిచేయాలి
- రాష్టంలోనే అత్యధిక సభ్యత్వ నమోదులో రంగారెడ్డి జిల్లా మొదటిస్థానంలో ఉండాలి
- హైడ్రా అక్రమ నిర్మాణాలకు పార్టీలకతీతంగా మా మద్దతు ఉంటుంది
- హైడ్రా మాదిరిగానే దేవాదాయ శాఖ భూములకు కమిషన్ వేయండి
- నవంబర్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండే అవకాశం ఉంది అందుకు సిద్ధం కండి
- రాష్టంలో మల్కాజ్గిరి నియోజకవర్గం తర్వాత చేవెళ్ల నియోజకవర్గం పెద్దది
- మెదక్ ఎంపీ రమునంద నవు



మొయినాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఆసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పనిచేసిన విధంగా పార్టీ సభ్యత్వ నమోదు విషయంలో పార్టీ నాయకులు కష్టపడి పనిచేయాలని సభ్యత్వ నమోదులో రంగారెడ్డి జిల్లా మా మెదక్ జిల్లాతో పోటీ పడే విధంగా ఉండాలని నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులపై అదిష్టానానికి రిపోర్టు ఇవ్వడం జరుగుతుందని మెదక్ పార్లమెంటు సభ్యుడురంగారెడ్డి జిల్లా పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జీ రఘునందనరావు స్పష్టం చేశారు. మిగతా 2లో

# భారత దేశం అన్ని రంగాలలో శర వేగంగా అభివృద్ధి చెందుతోంది

- ప్రధాని మోడీ కృషి తోనే అభివృద్ధి పలలు కనిపిస్తున్నాయి
- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బంగారు శృతి వెల్లడి




తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 26): భారత దేశప్రధాని నరేంద్ర మోడీ కృషి పట్టుదలతో నీ దేశం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతుంది అని ఆ ఘనత మోడీ కే దక్కుతుంది అని బీజేపీ పార్టీ రాష్ట కార్యదర్శి బంగారు శ్రుతి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోనీ దుర్గ గ్రాండ్ హోటల్ లో సోమవారం నాడు నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కు హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా బిజెపి గాలి వీచి ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాన మంత్రి అయ్యారు అని ఆమె గుర్తు చేశారు. 2014కన్నా ముందు పరిస్థితులు ఎలా వున్నాయో ఇప్పుడు ఎలా వున్నాయో ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారు అని అన్నారు. బిజెపి పార్టీ పట్ల ప్రతి ఒక్కరికి బాగా విశ్వాసం ఉన్నదని అందుకే మోడీ నాయకత్వాన్ని బలపర్చారు అని పేర్కొన్నారు. గతంలో వేలాది గ్రామాల్లో కరెంట్ సౌకర్యం లేదు అని ఇప్పుడు దిన్ దయాళ్ పథకంతో ప్రతి గ్రామంలో కరెంట్ సౌకర్యం ఏర్పడిందని అన్నారు. మహిళల ఆత్మ గౌరవం కాపాడేందుకు ఇంటింటికీ మరుగు దొడ్లు నిర్మించడం జరిగిందని ఆ ఘనత మోడీ కే దక్కుతుందని అన్నారు. ఆర్టికల్ 370నీ రద్దు చేశారు అని ఐదు వందల ఏళ్ల క్రితం నాటి శ్రీరామ మందిరం సమస్యను పరిష్కరించారు అని శ్రుతి పేర్కొన్నారు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కీ దీటుగా సగం అంటే ఎనిమిది ఎంపీ సీట్లను కైవసం చేసుకుంది అని అన్నారు బిజెపి సభ్యత్వాన్ని సవాల్ గా తీసుకొని పార్టీ అభివృద్ధి కోసం సభ్యత్వ నమోదు చేయాలి అని అన్నారు. దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీఒక్క బిజెపి పార్టీ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపిరాష్ట కార్య వర్గ సభ్యులు ఉప్పారి రమేష్ కుమార్, జిల్లా ప్రెసిడెంట్ మాధవ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సదా నంద రెడ్డి, తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా బిజెపి అడ్డా కావాలి



**మొదటిపేజీ తరువాయి...** సోమవారం మండల పరిధిలోని అశేశీనగరలోని ఓ గార్డెన్లో రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన పార్టీ సభ్యత్వ నమోదుపై జిల్లా స్థాయి సమావేశంలో రఘునందన్ రావు ముఖ్యఅతిదిగా పాల్గోని సభ్యత్వం విషయంలో నాయకులకు దిశ నిర్దేశం చేశారు. నాయకులు ఇంట్లో ఉంటే కుదరదని సభ్యత్వ నమోదు విషయంలో ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ గురించి చెప్పి పార్టీ సభ్యత్వం పొందే విధంగా చూడాలన్నారు. తన అనుభవం మీదకు నవంబర్ నెలలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అప్పటి లోపే సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని ఇందులో ఎలాంటి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అదిష్టానానికి రిపోర్డు పంపడం జరుగుతుందని స్పష్టం చేశారు. తప్పనిసరిగా మహిళలను సభ్యత్వంలో భాగస్వాములను చేసి వారిని కూడా సభ్యత్వం చేసుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులు కావాలుకునే వారు కష్టపడి పనిచేయాలని కష్టపడి. పనిచేసిన వారి పార్టీ గుర్తింపు ఉంటుందని చెప్పారు. హైడ్రా చేస్తున్న పనికి మా అధ్యక్షుడు కిషన్రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించిన విషయం గుర్తుచేశారు. రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, నాలాలకు అడ్డంగా అక్రమంగా కట్టిన వాటిని తొలగించాల్సిందేనని.. ఇందులో పార్టీలకు అతీతంగా హైడ్రాకు తమ మద్దతు ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో వంద సమస్యలు ఉన్నాయని హైడ్రా ఒక్కటే కాదని ముఖ్యమంత్రి రేవంతరెడ్డి దీనిని కూడా దృష్టిలో ఉ చుకోవాలని సూచించారు. దేవాలయాలకు చెందిన భూముల రక్షణకు హైడ్రాస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయే అవకాశం ఉందని వెంటనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా గతంలో సర్పంచ్లు గ్రామాల్లో పనిచేసిన వాటికి నేటికి బిల్లులు రాలేవని వెంటనే



చెల్లించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రులు అక్రమ కట్టడాల విషయంలో వారి వద్దనే పూర్తి సమాచారం ఉందని సీఎస్ స్థాయి అదికారులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అక్రమ కట్టడాలపై వివరాలు వెల్లడిస్తే ప్రజలే చూసుకుంటారని తెలిపారు. బీజేపీ అంటే ఒక సిద్ధాంతపరమైన పార్టీ అని ఇతర పార్టీల మాదిరి పైరవీలు చేసిన పదవులు పొందేందుకు అవకాశం ఉండదని కష్టపడితేనే గుర్తింపు అని మరోసారి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాకు 6 లక్షల సభ్యత్వ నమోదులు చేయించాలని అదిష్టానం టార్గెట్ ఇచ్చిందని ఖచ్చితంగా కి లక్షల సభ్యత్వాలను నమోదు చేయించాల్సిందేనని. ఇతర జిల్లాకు చెందిన తనను రంగారెడ్డి జిల్లాకు ఇంచార్జీగా అదిష్టానం నియమించిందని సభ్యత్వ నమోదులో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని సుతిమెత్తంగా హెచ్చరించారు. సెప్టెంబర్ 1వ తేదిన ప్రధాని మోడీ, జాతీయ అధ్యక్షుడు నద్దాలు డిల్లీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, రాష్ట్రంలో 3వ తేదిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రారంభిస్తారని, జిల్లా 4 తేదీన జిల్లా అధ్యక్షులు ప్రారంభిసా రని తెలిపారు అందరూ స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా గెలవాలంటే సభ్యత్వ నమోదు విషయంలో ఖచ్చితంగా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి.. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు అధారి, అంజకుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే రత్నం, జిల్లా సభ్యత్వ నమోదు కమిటీ ఇంచార్జీ మదుసూదన్ గుప్తా, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ కెన్వీనర్ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ప్రేమరాజ్. కంజర్ల ప్రకాష్, ఓబీసీ జిల్లా కార్యదర్శి ఎల్లని వెంకటేష్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోర నర్సింహ్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బట్టు రాజమల్లేష్ ఉపాదకుడు పాలకుల యాదయ్య యాయ ప్రధాన కార్యదర్శి తూర్పు మాదవరెడ్డి, ఆయా మోర్చాల అధ్యక్షుడు శ్రీకాంత్, లక్ష్మీవతియాదవ్, మండల అధ్యక్షుడు శ్రీకాంత, ఎస్సీమోర్చ జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర, కార్యదర్శి

## హైడ్రాను షాద్నగర్కు విస్తరించాలి

**మొదటిపేజీ తరువాయి...** నియోజకవర్గంలో చాలా చోట్ల నీటి వనరులను ధ్వంసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ నుంచి నియోజవవర్గంలోని రెడ్డి పాలెం వరకు వచ్చే ఫిరంగి కాలువను ధ్వసం చేసి అక్రమ కట్టడాలను నిర్మించి నీటి వనరులకు సమస్య సృష్టించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ ఫిరంగి కాలువపై మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు సైతం గతంలో ఎన్నో సార్లు అధికారులను ఫిర్యాలు చేశారని ఆయన గుర్తుచేశారు. ఫిరంగి కాలువ లాగా నియోజకవర్గంలో ఎన్నో ఫీడర్ చానెళ్లు ఉన్నాయన్నారు. ఫరూఖ్నగర్లోని బొబ్బిలి చెరువు అలుగు పారే సమయంలో ఫీడర్ చానెళ్ల ద్వారా అక్కమ్మచెరువు,అంచుకుంట చెరువు వెళ్లాల్సిఉండగా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రియల్టర్లు కాలువను ధ్వంసం చేసి వెంచర్లను ఏర్పాటు చేశారని, రెండు చెరువులకు వర్షపు నీరును వెళ్లకుండా చేశారని అన్నారు. నీళ్లు, చెరువులు, పాటు కాలువలను కబ్జాలను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని, లేదంటే భవిష్యత్ తరాలకు ప్రమాదం వాటిల్లుతుందని వివరించారు. నియోజకవర్గంలో ఆక్రమణలకు గురైన భూములు, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకునేందుకు హైడ్రా వంటి సంస్థ విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా విస్తరించి, భవిష్యత్ తరాలకు భరోసా కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు బాబర్ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, జగదీశ్వర్అప్ప, బాల్రాజ్గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, వీరేశం, హరినాథ్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

- తెలంగాణ హైకోర్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.శ్రీనివాస్
- అయ్యసాగరం వీరభద్ర స్వామి, మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన జె. శ్రీనివాస్



ఆమనగల్లు, మేజర్న్యూస్ (ఆగస్టు 26):భారత న్యాయవ్యవస్థలో మూడు కొత్త నేర చట్టాలను భారత ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలంగాణ హైకోర్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజలంతా కొత్త చట్టాలపై అవగాహన కలిగివుండాలని ఆయన కోరారు. ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు సింగిల్విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్గుప్త, బిఆర్ఎస్ నాయకులు బాచిరెడ్డి శ్రీనివాస్రెడ్డి, కుటుంబీకులతో కలిసి ఆమనగల్లు మండలం అయ్యసాగర త్రిపురాంతకేశ్వర వీరభద్రస్వామి ఆలయాన్ని, అదే విధంగా కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు హైకోర్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు జె. శ్రీనివాస్ను ఆలయాల పూజారులు, ఉద్యోగులు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు జె. శ్రీనివాస్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం ఇలాంటి చట్టాలు అమలులోకి వచ్చాయని, ప్రజలు ఈ చట్టాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ పోలీసులు ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు కూడా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుటుంబీకులు, ఆయా ఆలయాల నిర్వాహకులు, పూజారులు పాల్గొన్నారు.

## నీలిమ ఆస్పత్రి వద్ద భూబాధితుల ఆందోళన

**మొదటిపేజీ తరువాయి...** ఉద్రిక్త వాతావారణం చోటు చేసుకుంది. ఇరు వర్గాలు దుషించుకొని దాడి చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను అక్కడి పంపారు. ఈ సందర్భంగా ప్రభాకర్రెడ్డి, రాజేష్ మాట్లాడుతూ సర్వేనంబర్ 796లో తమ భాగ స్వాములతో కలిసి 11 ఎకరాల 20 గుంటల భూమిని కొనుగోలు చేశామని, అందులో నుండి 7 ఎకరాల 20 గుంటల భూమిని పల్లా రాజేశ్వర్రెడ్డి సంబంధించిన గాయత్రీ ఎడ్యుకేషన్కు విక్రయించినట్లు తెలిపారు. మిగిలిన తమ భూమిని సైతం పల్లా రాజేశ్వర్రెడ్డి అక్రమించి తమను భూమిలోనికి రానివ్వకుండా భయబ్రాంతులకు గురి చేశాడని ఆరోపించారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.చట్ట ప్రకారమే కొనుగోలు చేశాము: అనురాగ్ విద్యాసంస్థలు, గాయత్రీ ఎడ్యుకేషన్ పేరిట చట్ట ప్రకారమే భూమిని కొనుగోలు చేశామని, అన్ని అనుమతులతో నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రాజకీయ కక్షతో పల్లా రాజేశ్వర్రెడ్డిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఏదైన ఉంటే కోర్టును ఆశ్రయించాలని కోరారు.

### పోచమ్మ దేవాలయ పునఃనిర్మాణానికి దాతల సహకారం



ఆమనగల్లు, మేజర్న్యూస్ (ఆగస్టు 26): ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో పురాతన పోచమ్మ దేవాలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్థుల కోరికమేరకు కర్నాటి భగవాన్రెడ్డి కుమార్తే జిల్లెల్ల శరణ్యపవన్కుమార్ రెడ్డి దంపతులు ఆలయ పునఃనిర్మాణానికి ముందుకు వచ్చినట్లు తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు దోనాదుల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయ పునఃనిర్మాణ దాతలను గ్రామస్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మాజీ మార్కెట్ చైర్మన్ పోలెపల్లి నారాయణ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ మహిళలు, నాయకులు పాల్గొన్నారని దోనాదుల కుమార్ తెలిపారు.

## హైడ్రా కబ్జా దారులపై కఠినంగా వ్యవహరించాలి



**మొదటిపేజీ తరువాయి...** నడి రోడ్డుపై పచ్చ జెండా పాతి దాని దర్గాలుగా మార్చి రోడ్డు ప్రయానికులకు ట్రాఫిక్ ఇబందులకు గురిచేస్తున్నారు. ఇలాంటివి నడిరోడ్డుపై వున్నా వెంటనే తొలగించే విధంగా చర్యాలు తీసుకోవడం మంచిదన్నారు. ఇక్కడే రింగురోడ్డు 16వ ఎగ్సిట్ వున్నది దీనివల్ల ట్రాఫిక్ స్థవభించి వాహన దారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డుపై కబ్జాలను స్వాదీనం చేసుకుని 200 ఫీట్ల రోడ్డును స్వాదీనం చేసుకుని సర్వీసు రోడ్డు నిర్మాణం చెయ్యాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి స్థానిక ప్రజలు వినతి పత్రం సమర్పించారు. ఇక్కడ సర్వీసు రోడ్డు లేనందు వల్ల రైతులు కూరగాయలు తరళించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే సర్వీసు రోడ్డు సమస్యలు పూర్తి చేయ్యాలని అన్నారు. హైడ్రా తీరుపై ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి ఇలా స్పందించయారు. హైడ్రా ఒక మంచి వ్యవస్థ హైదరాబాదులోని చెరువులను రక్షిస్తుంది కబ్జాలను నిరోదిస్తుందన్నారు. తెలంగాణలో 80 శాతం ప్రజలు హైడ్రాకు మద్దతు పలుకున్నారు కేవంల స్వార్థంతో కొందరు వ్యతిరేకిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా హైడ్రాకు మద్దతు పలుకుతున్నామనారు. హైడ్రా పనితీరులో నిందితులెవరో బాదితులెవరో గుర్తించాలి, కబ్జా కోరులను కఠినంగా శిక్షించాలి, బాదితులకు హైడ్రా న్యాయం చెయ్యాలన్నారు. దీనికి కారణమైన అధికారులను చట్టపరంగా పూర్తి చర్యలు తీసుకోవాలి, హైడ్రా గుడి భూమలకు ప్రభూత్వ భూలకు కూడా విస్తరించాలను ప్రభూత్వానికి సూచించారు. దీని వల్ల అన్యాక్రాంతమైన ప్రభూత్వ దేవాలయ భూములు రిరిగొస్తాయన్నారు. మంచిపని చేస్తున్న హైడ్నాకు అందరు మద్దత్తునివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల అధికారి ధర్మారెడ్డి, సరిత, తోకల శ్రీనివాస్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కే.దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్ యాదవ్, కే.ప్రదీప్ రెడ్డి, బాను రెడ్డి, జగ్జీవన్ రెడ్డి, పరమేష్ గౌడ్, మల్లేశ్, శ్రీకాంత్, గణేష్, సురేందర్, మల్లేశ్ యాదవ్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జయంతి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 26):శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని మాతృదేవోభవ అనాధాశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు 130 మంది మానసిక వికలాంగుల మధ్య ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగిందని మాతృదేవోభవ అనాధాశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి తెలిపారు. అనాధలకు మానసిక ఒత్తిడిని దూరం చేసేవారు సంతోషంగా మనస్సు ఉల్లాసంగా ఉండాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతి సంవత్సరంలాగే ఈసారి కూడా 130 మంది అనాధ మానసిక వికలాంగుల మధ్య ఎంతో సంబరంగా ఉట్టి కొట్టి జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు కుటుంబ సభ్యులు ఆశ్రమ వాసులు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో కన్నులపండుగగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు

● హాజరైన ఎంపి ఈటల రాజేందర్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



వేదిపకపైమాట్లాడుతున్న మాల్కాజ్గిరి ఎంపి ఈటల


వేడుకలలో సాంస్కృతిక నృత్యలు వేస్తున్న చిన్నారులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 26): పీర్జాదిగూడలో ఆర్.కె యువభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని రాయంచ అవెన్యూలో ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ వేడుకలు కన్నులపండువగా జరిగాయి. తొలుత శ్రీ కృష్ణ అలంకరణతో ప్రారంభమైన వేడుకలో గోమాత హారతి, చిన్ని కృష్ణ గోపికల వేష ధారణ, చిత్ర లేఖనం పోటీల నిర్వహణ, భగవద్గీత విశిష్టతపై ప్రసంగాలు, ఉట్టి కొట్టే మహత్తర కార్యక్రమంతో పాటు శ్రీ కృష్ణ జన్మ ఆవశ్యకతపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి లోక్ సభ సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ లోకంలో ధర్మం గతి తప్పినప్పుడు, అవని, పధర్మం పెచ్చు విరినప్పుడు భగవానుడు జన్మిస్తాడని.. అదే క్రమంలో శ్రీ మహా విష్ణువు ఎనిమిదవ అవతారంగా ద్వాపర యుగంలో శ్రీ కృష్ణ భగవానుడు జన్మ తీసుకుని ధర్మ పరిరక్షణ చేసాడని తెలిపారు. ఆ దేవదేవుడి పసి తనంలోనే లోక కంఠకుడైన కంసుడిని వదించి సర్వ జనుల హితం కలిగించాడని అన్నారు. మహాభారత యుద్ధంలో కౌరవుల పక్షం వహించిన భగవానుడు మహోన్నతమైన భగవద్గీత అందించి జగద్గురువుగా ప్రసిద్ధికెక్కారని వివరించారు. గీతలో ఆయన అందించిన సారం అర్థం చేసుకుంటే మానవ సమాజంలో ఎవరికి వారు పాటించాల్సిన విదివిదానాలు, నడవడిక అర్థమవుతాయన్నారు. ఆ భగవానుడు భోదించిన గీతా సారాంశం నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. భగవద్గీత అధ్యాయాలు ఆకలింపు చేసుకుంటే నేటి తరంలో ఎటువంటి పెడ ధోరణులు, రుగ్మతలు తలెత్తవని, శారీరకంగా, మానసికంగా వ్యక్తి ఉన్నతిని పొందుతాడని అన్నారు శ్రీ కృష్ణ పరమాత్మ లీలలను నెమరు వేసుకోవడానికి జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరత వేదిక జాతీయ కన్వీనర్ అప్పల ప్రసాద్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సి. కృష్ణ యాదయ్. పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారు పవన్ రెడ్డి. తుంతుర్తి రవి. నెమలికొండ అనిల్ రెడ్డి, రాంపల్లి యాదగిరిగౌడ్, చిత్తరంజన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# జుంటుపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకం



యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 26): మండలం పరిధిలోని జుంటుపల్లి చివరలోరామస్వామి దేవాలయం దగ్గర శ్రావణ మాస సోమవారం (బ్రహ్మసూత్రం కలిగిన) శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో రుద్రా భిషేకం, పూజలను అర్చకులు జంగం రాజు స్వామి,జుంటుపల్లి జంగం బుచ్చయ్య స్వామి శాస్త్రోక్తంగా పూజలు జరిపించారు ఈ సందర్భంగా స్వామి వారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి మంత్ర పుష్ప పూజలను వేద మంత్రాలతో జరిపించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదలు స్వీకరించారు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు కొడంగల్ ఆనంద్ రావు రావు దంపతులు ప్రత్యేక అభిషేకంలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26): కృష్ణ జన్మాష్టమి వేడుకను పురస్కరించుకొని దోమ మండల కేంద్రం నందు క్రాంతి విద్యాలయం కాలనీలో గల శివ మారుతి మందిరం నందు కృష్ణాష్టమి వేడుకలను గౌరీ మాత గ్రూపు సభ్యులందరూ కలిసి జరుపుకున్నారు. ఇందులో భాగంగా చిన్ని కృష్ణుని ఊయలలో వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరీ మాత గ్రూపు సభ్యులందరూ మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కండి

● మేడ్చల్ కాంగ్రెస్ ఎ – బ్లాక్ అద్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి


మాట్లాడుతున్న వేణుగోపాల్ రెడ్డి

శామీర్పేట,మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతి ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని, మేడ్చల్ జిల్లా కనుమరుగైతుందని వస్తున్న వార్తల కథనాల్లో నిజం లేదని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాగానే కొనసాగుతుందని మేడ్చల్ కాంగ్రెస్ ఎ – బ్లాక్ అద్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం శామీర్పేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. గోతికాడి నక్కలాగా కాచుకుని కూర్చున్నారని వారి మాటలను ప్రజలు, నాయకులు నమ్మకూడదని కోరారు. ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకుని మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను మాత్రమే జిహెచ్ఎంసిలోకి కలిపే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. శామీర్పేట, మూడుచింతలపల్లి మండల వ్యవస్థలోనే ఉంటాయని, జిల్లా పరిషత్, మండల పరిషత్లు కొనసాగుతాయని కుండ బద్దలు । కొట్టారు. మేడ్చల్ జిల్లాను తీసేయాలనే ఆలోచన ప్రభుత్వానికి అసలు లేదని నిక్కచ్చిగా తేల్చి చెప్పారు. మేడ్చల్, శామీర్పేట, మూడుచింతలపల్లి మండలాలు గ్రామీణ ప్రాంతంలోనే ఉన్నాయని పంచాయతి వ్యవస్థకు అనుకూలంగానే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. మేడ్చల్, శామీర్పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని గ్రామాలు ఏ బ్లాక్ పరిధిలోకి వస్తాయని నా వంతు బాధ్యతగా ప్రజలకు, నాయకులకు హామీ ఇస్తున్నానని గ్రామపంచాయతీలుగా కొనసాగుతాయని అన్నారు. వదంతులు నమ్మవద్దని రెండు మండలాలను జిహెచ్ఎంసి లోకి విలీనం చేయడానికి ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ని సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగస్తులకు క్రీడల పోటీలు

● జిల్లా యువజన మరియు క్రీడల అధికారిహనుమంతు రావు


అధికారి హనుమంతురావు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, సుప్రసిద్ధ భారతీయ హాకీ క్రీడా కారుడు శ్రీ మేజర్ ధ్యాన్ చాంద్ జన్మ దినము పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల కార్యాలయం, ఆద్వర్యంలో తేది 29-08-2024 న ఉదయం 9.00 గంటలకు ఇండోర్ స్టేడియం పరిగి నందు జాతీయ క్రీడ దినోత్సవము నిర్వహించడం జరుగుగుందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారిహనుమంతురావు తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగస్తులకు క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి పోటీలలో పాల్గొనే ఆసక్తి కలిగిన ప్రభుత్వ ఉద్యోగస్తులు తేది: 28-08-2024 సాయంత్రం 05:00 గంటల లోపు తమ పేరును జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఆఫీస్ వాట్సప్ నెంబర్ 9676638201 కు పంపించి నమోదు చేసుకోవాలన్నారు.

# వోలీఫేయిత్, స్మార్ట్స్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు, 26): హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘట్ కేసర్ పట్టణంలోని హోలీ ఫేయిత్ గ్రామర్‌హై స్కూల్, ఎన్ఎఫ్‌సి నగర్‌లోని స్మార్ట్స్ కిడ్స్ పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో పోటీ పడ్డారు. విద్యార్థి దశలోనే మహాభారతం, భాగవతం, రామాయణం వంటి చరిత్రలు వాటి ప్రాధాన్యతను వేషధారణతో ప్రదర్శించడం వల్ల భవిష్యత్తులో ఉన్నతులగా ఎదిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి తెలిపారు. అత్యుత్తమ వేషధారణతో పాటు ఉత్తమంగా ప్రదర్శనలు చేసిన విద్యార్థులను ఆయన అభినందించి బహుమతులను అందజేశారు.



# లారీ డ్రైవర్ను చంపిన కేసులో రెండో ముద్దాయికి ప్రోక్లమేషన్ ఆర్డర్ జారీ

● సెప్టెంబర్ 13 లోగా కోర్టులో హాజరుకాని ఎడల చట్టపైనమైన చర్యలు తీసుకుంటాం ● కోటపల్లి పోలీసుల హెచ్చరిక

కోటపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 26): 2018 వ సంవత్సరం మండల కేంద్రం లో లారీ డ్రైవర్ను కిరాతకంగా చంపిన విషయంలో రెండవ ముద్దాయిగా గుర్తించిన తాండూరు పట్టణంలోని ఇందిరానగర్కు చెందిన అబ్దుల్ సలీం గత కొంతకాలంగా కోర్టుకు హాజరు కాకపోవడం పై ప్రోక్లనేషన్ ఆర్డర్ ను జారీ చేసినట్లు కోటపల్లి పోలీసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి...కోటపల్లి పిఎస్ కు సంబంధించి క్రైమ్ నెంబర్ 18/2018 సెక్షన్ 302, 506 పిడిజె 34 ఐపిసి కేసు విచారణకు సంబంధించి రెండవ ముద్దాయి తాండూరు లో ఇంద్ర నగర్ కు చెందిన అబ్దుల్ సలీం తండ్రి అబ్దుల్ రహీం కోర్టు ముందు విచారణకు హాజరుకానందున వికారాబాద్ ఖఆఏ కోర్టు అతని ఆచూకి కొరకు ప్రోక్లమేషన్ ఆర్డర్ జారీ చేసి అతని ఆచూకీ కొరకు ప్రకటన చేయడం జరిగినది. అతడిని సెప్టెంబర్ 13వ తేదీ లోపు కోర్టు ముందు హాజరు కావలసిందిగా ప్రకటనలో తెలియజేశారు. లేనియెడల తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరిక చేశారు.

# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పర్యవేక్షిస్తున్న జల్‌పల్లి నరేందర్





శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సాతాంరాయ్‌లో ఇటీవల 15 లక్షల సాధారణ నిధులతో ప్రారంభమైన అడర్‌గ్రౌండ్ డ్రైనేజీని పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ఎస్సీసేల్ ఉపాధ్యక్షులు జల్‌పల్లి నరేందర్. మా ప్రాంతానికి నిధులిల్చి అభివృద్ధికి తోడ్పడుతున్న ముఖ్యమత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాలు తెలియ చేశారను. అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలోనే జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపిస్తున్నారన్నారు. నేడు కబ్జాకు గురైన చెరువుల పరిరక్షణకు హైడ్రా చేస్తున్న పనితీరు ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన చొక్కంపేట ఆంజనేయులు



షాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 26) : డా. బిఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు 2024 సంవత్సరమునకు గాను మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. ఈ అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ గారు అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కావులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ కాన్ఫరెన్స్ సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని తెలియజేశారు. ఈ అవార్డు ఎంపిక పత్రాన్ని అందజేసిన వారిలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ అనుమాండ్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ నవీన్‌కుమార్ జన్మదిన వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 26)ః మణికొండ మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని అల్కాపురి 100 పీట్ రోడ్ నెంబర్ అపోలో ఫార్మసి ఎదురుగా ఈట్ వన్ షాపులో సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధన్‌రాజ్, సినియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, యాలల కిరణ్, సురేఖ, శ్రీధర్‌గుప్తా, ప్రవీణ్, ఎర్రోళ్ల రమేష్, షేఖ్ అశూక్ ఆలీ, నవీన్‌గురుకుల, ప్రవీణ్‌కుమార్, ఏరోళ్ల భిక్షపతి, కృపాకర్, మునేష్, జైశ్రీరామ్, భిక్షపతి, మల్లాపురం శ్రీనివాస్, రుద్రపాటి ఉదయ్, మహేష్, విష్ణు, సాయి, జయరాం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంప జాతర

### -వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26)ః చేవెళ్ల శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం గంప జాతర పండుగను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారికి ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారి పల్లకి సేవలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతియేటా ఆషాడమాసంలో గంప జాతర పండుగను నిర్వహించడం అనవాయితీగా జరుగుతుందని దేవాలయ పూజారులు వామనాచార్యులు, కన్నా తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, పూజారి వైభవ్, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీర్‌పేట్‌లోని వివిధ కాలనీలను సందర్శించిన మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి

- పొంగుతున్న డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
- సత్య సాయి నగర్, మిథిలా నగర్ కాలనీలో వరద నీటి సమస్యను పరిష్కరించాలి
- అధికారులకు ఆదేశించిన శాసన సభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 26): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ వివిధ కాలనీలో సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వర నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ మెయిన్ రోడ్డు నందు పొంగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టవలసిందిగా అలాగే ప్రధాన రహదారి వెడల్పు పనులు చేపట్టాలని, సత్యసాయి నగర్, మిథిలా నగర్, కాలనీలను వరదనీటి సమస్య నుండి పరిష్కారం దిశగా ఔట్లెట్ కు సంబంధించిన పరిష్కారం కొరకు ఎస్ ఎన్ డి పి అధికారులు నగరపాలక సంస్థ అధికారులతో కలిసి నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.... ఈ సమస్యలన్నిటికీ తగు చర్యలు వెంటనే చేపట్టాల్సిందిగా ఆమె అధికారులకు ఆదేశించారు. త్వరగతిగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని అన్నారు. సత్య సాయి నగర్, మిథిలా నగర్ కాలనీలలో వరదనీటికి శాశ్వత పరిష్కారం తొందరలో కావాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య, బొక్క రాజేందర్ రెడ్డి, రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, సురేఖ రమేష్, సిద్ధాల పద్మ అంజయ్య,ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, కాంట్రాక్టర్.లు, కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూమేష్ గౌడ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ జ్ఞానేశ్వర్, డి ఈ వెంకన్న, ఏ ఈ ఈ శ్రీనివాసులు, మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోచమ్మ అమ్మవారి బోనాలు







కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 26):కందుకూరు మండలంలోని నేదునూర్, మాన్యగూడ, అగర్‌మియా గూడ, బాచుపల్లి గ్రామాలలో సోమవారం గ్రామ దేవతలు పోచమ్మ, మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాన్ని నెత్తిన పెట్టుకుని బయలుదేరి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజులవిన్యాసాలతో, తొట్టెల ఊరేగింపుతో గ్రామస్తులంతా అమ్మవారి ఆలయానికి చేరుకుని వర్షాలు బాగా కురింపించి ప్రజలకు చల్లని దీవెనలు అందించాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పరమేష్,అగర్‌మియా గూడ మాజీ ఉపసర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి, వివేకనంద స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ ఈరల్లపల్లి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు జంగారెడ్డి, డి.మహేందర్, సీహెచ్.రవిందర్, ఎన్.పాండు, గణేష్,భూపాల్‌రెడ్డి, చిగురింత దయాసాగర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, జి.కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌రెడ్డి, ఈ కిరణ్ కుమార్‌రెడ్డి, టింకు, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, జైపాల్ యాదవ్, ప్రవీణ్, శ్రీనుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

★★ నేదునూరులో టీయుఎఫ్ఐడిసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహరెడ్డి, మాజీ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, సురేష్, రూప్‌చందర్, శ్రీనివాస్, బాబు, సంజీవరెడ్డి, బాలయ్య రవీందర్,దర్శన్, కుమార్, రాములు గణేష్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

★★దెబ్బడగూడలో మహకాంళి అమ్మవారి బోనాలు పెద్ద కురుమ బండ నర్సింహ, సెల్వోజి బద్కు మల్లేష్ ఆధ్వర్యంలో ఊరేగింపుతో వెళ్ళారు. ప్రజలందరు సుఖశాంతులతో వర్ధిల్లాలని, వర్షాలు భాగా కురిసి పాడిపంటలతో చల్లాగా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నారు. కార్యక్రమంలో జంగయ్య, బద్కు సంగయ్య, నరేష్, రాజు, బండ ఐలయ్య, మహేష్, కాసా మహేష్, మహిపాల్, సురేష్, మల్లేష్, బద్కు సురేష్, బండ పాండు, వస్పరి శ్రీను, భిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.

★బాచుపల్లిలో మల్లన్న, పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సురేష్, యుగంధర్‌రెడ్డి, చెవులపల్లి కృష్ణ, దువ్వాసి నర్సింహ, ఎగిరిశెట్టి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ దిశగా ప్రభుత్వాలు పనిచేయాలి

● ప్రజాస్వామ్యంలో చట్టం, న్యాయం అందరికీ సమానంగా ఉండాలి: చెరుకు రమేష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి(మేజర్ న్యూస్)ఆగష్టు, 26) :మహిళలకు రక్షణ దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులు చెరుకు రమేష్ పేర్కొన్నారు.సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ నేషన్ ఆంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయమండలి గెట్ టు గెదర్ పరిచయ వేదిక కార్యక్రమం షామీర్పేట్ కట్ట మైసమ్మ దేవస్థానం దగ్గర నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులు చెరుకు రమేష్ మాట్లాడుతూ ... డిసెంబర్ 9న కలకత్తా రాష్ట్రంలో విధి నిర్వహణలో ఉన్న డాక్టర్ పై హత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ..... మహిళలకు రక్షణ దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని , మహిళలపై ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని మహిళలకు చట్టపరంగా, రక్షణ కల్పించి, న్యాయం చేయాలని అన్నారు. ఆర్గనైజేషన్ విధానాల గురించి ప్రజలకు స్వచ్ఛందంగా అందించే సేవలను భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలు ఉపయోగించుకునే విధంగా ప్రాథమిక హక్కులను, కల్పించే దిశగా మనం తోడ్పాటు గా ఉండాలని , ప్రజాస్వామ్యంలో చట్టం, న్యాయం, అందరికీ సమానంగా ఉండాలని పేర్కొన్నారు. సమానత్వంగా స్వేచ్ఛగా జీవించే హక్కులు, వెట్టి చాకిరి కట్టు బానిసత్వం బాల కార్మిక వ్యవస్థ నిషేధం గురించి, మత వ్యవహారాల నిర్వహణలో స్వేచ్ఛ, రాజ్యాంగ పరివారపు హక్కులు, గురించి ప్రధానంగా మాట్లాడుకోవడం జరిగింది. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల పట్ల, మన సామాజిక న్యాయమండలి సభ్యులు గౌరవప్రదంగా ఉండాలని



సూచించారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సురేష్ సింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగ శ్రీనివాస్ గౌడ్, ఉమెన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ బీసాబోయిన శిరీష ,అడ్వైజర్ కనోజియా రేఖ, ఉమెన్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మైలారం పద్మావతి,సెక్రెటరీ మంచినీళ్ళ లక్ష్మణ్, ఉమెన్ సెల్ సెక్రెటరీ తప్పెట సుజాత, ఫౌండేషన్ బోర్డు ఇల్లందుల ప్రభాకర్,బిడ్ల జ్యోతి ,అజ్మీర కృపాకర్ నాయక్, దొడ్డ నాగేశ్వరరావు, మహమ్మద్ అక్బర్, గడ్డం వినోద్, జగదీష్, బత్తుల సాయి తేజ, అనసూజ , జైష్వాల్ మాధవి, కట్ట అనుష,పిల్ల ప్రియ, కవిత, వరలక్ష్మి, సులోచన, రాజేష్ సాంగ్వన్, సన్యద టీవీ న్యూస్ రిపోర్టర్ అంబాల సురేష్, భాను ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుతమైన వాతావతావరణంలో ఉత్సవాలు జరుపుకుందాం

● అన్ని అనుమతులతోనే గణేషుడి మండపాలను ఏర్పాటు అందరి బాధ్యత ● ప్రజాప్రతినిధులు, యువతతో కీసర పోలీసుల సమిక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కుషాయిగూడ ఏసీపీ మహేశ్.



హజరైన ప్రజాప్రతినిధులు, యువత.

కీసర,మేజర్‌న్యూస్ః తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో హిందు సోదరులు జరుపుకునే గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు భాధ్యత వహించాలని కుషాయిగూడ ఏసీపీ టి.మహేశ్ పేర్కొన్నారు. సోమవారం కీసర పోలీస్ స్టేషన్ అద్వర్యంలో గణేష్ ఉత్సవాల కమిటీ అవగాహన సదస్సు సిఐ వెంకటయ్య నిర్వహించారు. దీనిలో భాగంగా కుషాయిగూడ ఏసిపి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ గణేష్ నిమర్జనం సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, అలాగే గణేష్ మండప అనుమతులపై కులంకుషంగా వివరించారు. ప్రతి మండప నిర్వాహకులు భాధ్యతగా ముందస్తుగా పోలీస్ శాఖ ఏర్పాటు చేసే యాప్‌లో పర్మిషన్ తీసుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ గురించి యాప్‌లోనే విద్యుత్ అనుమతి పొందాలన్నారు. సీఐ వెంకటయ్య మాట్లాడుతూ...గణేష్ మండపాల నిర్వాహకులు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని, ఎటువంటి అవాంఛనీయక సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. పర్యవరణం దృష్ట్యా మట్టి గణేష్ విగ్రహాలనే పూజించాలన్నారు. కాలనిల్లో ఏర్పాటు చేసే మండపాలను దారికి అడ్డంగా ఏర్పాటు చేసుకోవద్దని దాంతో వాహనదారులకు అత్యవసర సమయాల్లో అనేక ఇబ్బందులు పడాల్సివస్తుందని తెలియజేశారు. ప్రతి మండపం వద్దకు పోలీస్ పెట్రోలింగ్ వస్తుందని అనుమతులు లేకుండా మండపం ఏర్పాటు చేసిన మండపాల్లో అసాంఘిక కార్యక్రమలాంటి వాటికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, దమ్మాయిగూడ చైర్మన్ వసుపతి ప్రణీత, కౌన్సిలర్లు, కీసర విద్యుత్ శాఖ ఏ ఈ మురళీకృష్ణ, కీసర వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు, కమిటీ నిర్వాహకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలి

● వివేకానంద కెవిఎం, కెపిఎం, విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 26)ః సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించి వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వివేకానంద కెవిఎం, కెపిఎం, విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రహ్లాద్ రావు అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోనికెవిఎం, పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ... భావితరాలకు అందించే దిశగా సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించాలి విద్యార్థులకు చిన్ననాటి నుండి దేశభక్తి, దైవభక్తి పెంపొందించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



గోపిక, కృష్ణుని వేషధారణలో చిన్నారులు

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో చిన్నారి కష్వి సందడి



కృష్ణ, గోపిక వేశాధారణలో చిన్నారి కశ్వి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26)ః శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సాకేత్ నగర్ లో నివాసం ఉండే సి.సతీష్ కుమార్ మనమరాలు చిన్నారి కష్వి ని శ్రీ కృష్ణ మరియు గోపిక వేషధారణలో కుటుంబ సభ్యులు అందంగా అలంకరించి శ్రోతలకు, దృశ్యకారులకు కనువిందుగా చేశారు.కష్వి ని అంగ రంగ వైభవంగా అలంకరించి కుటుంబ సభ్యులందరూ ఆనంద పరవశులయ్యారు. చిన్నారి కష్వి ని వేషధారణలో చూడముచ్చటగా కనువిందు చేశారు. శ్రీ కృష్ణ మరియు గోపికవేషధారణలో ఉన్న చిన్నారి కష్వి ని చూసి తాతయ్య సి.సతీష్ కుమార్ నాయనమ్మ సి.రంజన కొడుకు శ్రీ సందీప్ కుమార్, కోడలు సి.నిఖిత మరియు తన చిన్న కుమారుడు సి విజయ్ కుమార్ చిన్నారి కష్వికి శుభాశీస్సులు అందజేశారు.

# చిన్ని కృష్ణుడికి ఊయల సేవా

● చిర్యాల శ్రీలక్ష్మీనృసింహుడి ఆలయంలో కనులపండుగలా శ్రీకృష్ణాష్టమి



చిర్యాల ఆలయంలో చిన్నికృష్ణుడికి ఊయల సేవా కార్యక్రమం.

కీసర,మేజర్‌న్యూస్ః శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు జరిగాయి. సోమవారం శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకొని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, దర్మకర్త శ్రీహరిలు చిన్నికృష్ణుడికి పలు రకాల ప్రసాదాలు, పుష్పాలతో స్వామివారికి అర్చనలు చేసి స్వామివారికి (ఊజాల సేవ) ఉయ్యాల సేవ జరిపించారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులు చిన్నికృష్ణుడికి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలకు విక్షించి పులకరించిపోయ్యారు. ఊయల సేవలను చేసి ఎక్కడ ఇలాంటి దర్శనం కలుగలేదని ఎంతో పుణ్యం చేసుకున్నామని భక్తులు వాపోయ్యారు. భక్తులకు ఆలయ చైర్మన్ వెన్నను ప్రసాదంగా భక్తులకు వితరణ చేశారు.

# తాండూరులో ధూమ్ ధాంగా జరిగిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

● ఎక్కడ చూసినా కనుల విందుగా వేడుకలు

● వేడుకల్లో పాల్గొన్న సరళ శ్రీనివాస్ రెడ్డి



వేడుకల్లో పాల్గొన్న సరళ శ్రీనివాస్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 26)ః తాండూరు పట్టణంలో సోమవారం నాడు వివిధ చోట్ల శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కనుల విందుగా కన్నయ్య పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడ చూసినా ధూమ్ ధంగా ఈ వేడుకలకు జరుపుకున్నారు. కన్నయ్య జన్మ దినం సందర్భంగా అనేక అలంకరణలతో కూడుకున్న ఉయ్యాలలో కృష్ణుని ప్రతిమను ఉంచి పాటలతో నృత్యాలతో హారతీస్తూ కృష్ణుని ప్రతిబాను చెప్పుతూ వేడుకలకు జరుపుకున్నారు. కృష్ణుణ్ణి అందచందగా అలంకరించి రక రకాల పుష్పాలు తులసి మాలతో తయారు చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తాండూరు పట్టణంలోని మాల్ రెడ్డి పల్లీ రోడ్ మార్గంలో గల ద్వారక నగర్ లో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఆర్‌బిఓఎల్ ఫాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యాని సరళ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకురాళ్ళు సునిత సంపత్ కుమార్, నీరజ బాల్ రెడ్డి, గరుగుపల్లీ బ్రమరంభ, విజయ లక్ష్మి, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం
27 ఆగస్టు 2024

## శ్రీహర్ష స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 26):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ హర్ష స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ హర్ష స్కూల్లోని చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణలతో సందడి చేశారు.అలాగే స్కూల్ ఆవరణలో చిన్నారులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు.శ్రీ మహావిష్ణువు అవతారుడైన శ్రీకృష్ణుడు భూమి మీద జన్మించి, చిన్నతనం నుండే ఎన్నో అద్భుతాలు సృష్టించి, రాక్షసులచే ఎంతోమంది భక్తుల ప్రాణాలు కాపాడారన్నారు.శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు జరుపుకోవడం మన అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో కర్రస్పాండెంట్ వి శిరీష, అకాడమిక్ డీన్ ఏ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ వి స్వప్న, అకాడమిక్ ప్రిన్సిపల్ జి ఎన్ విష్ణు, లక్ష్మయ్య, గుప్త, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

**5 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన కౌన్సిలర్ బుడుమల యాదగిరి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 26):కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జల్ పల్లి గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బుడుమల యాదగిరి అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన మున్సిపల్ జనరల్ ఫండ్ 5 లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కౌన్సిలర్ యాదగిరి సోమవారం ప్రారంభించారు.ఈ డ్రైనేజీ పనులు జల్ పల్లి గ్రామంలోని డాక్టర్ పాండర్ ఇంటి నుండి ఎస్.కె టైలర్ వరకు జరుగుతాయన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.సంవత్సరాల తరబడి జల్ పల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యిందన్నారు. ఈరోజుతో గ్రామంలోని డ్రైనేజీ మురుగునీటికి శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిగే మల్లేష్, దూడల బాలరాజు గౌడ్,ఎండి సాదిక్, వై సుదర్శన్, వై వినోద్, జి శ్రీను, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాను విస్తరింపజేయాలనే ఎమ్మెల్యే ప్రయత్నం హర్షణీయం

**– కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పినపాక ప్రభాకర్**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 26) : చెరువులను, కుంటలను, నాళాల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసు కువచ్చిన హైడ్రాను షాద్‌నగర్ ప్రాంతానికి విస్తరిం పజేయాలనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రయత్నం హర్షనీ యమని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పినపాక ప్రభాకర్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. భావితరాలకు హైడ్రా భరోసాగా నిలుస్తుందని, చెరువులను, నాళాలను కాపాడాలనే మంచి ఆలోచనతో హైడ్రాను షాద్‌నగర్ ప్రాంతానికి విస్తరింపజేయాలనే ఎమ్మెల్యే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నో చెరువులు, కుంటలు, పాటు కాలువలు, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, అదేవిధంగా పట్టణంలో సైతం రోడ్లు, స్మశానవాటికలు, పార్కులు కబ్జాలకు గురవుతున్నట్లు తెలిపారు. వీటన్నింటీ పరిరక్షణకు హైడ్రా అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ చట్టాన్ని హైదరాబాద్ నగరానికే పరిమితం చేయకుండా, నియోజకవర్గానికి కూడా హైడ్రా వస్తే ఎంతో శుభపరిణామమని అన్నారు. హైడ్రాను షాద్‌నగర్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## గత బీఆర్ఎస్ పాలకుల వల్లే చెరువుల ఆక్రమణలుహైడ్రాతో భవిష్యత్ తరాలకు మేలు : కేఎల్ఆర్



మహేశ్వరం మేజర్ న్యూస్ (ఆగస్టు 26): సమస్యల సుడిగుండంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని గత పాలకులు ముంచారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజల ఇబ్బందులను, సమస్యలను తెలుసుకున్నారు. భారీగా వచ్చిన అర్జీలను పరిశీలిస్తే మొత్తం భూకబ్జాలు, ఆక్రమణలు, చెరువులు కుంటలు మాయమైన విషయం తెలుస్తుందని కేఎల్ఆర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ముంపు కాలనీలను ముంచేత్తిన గత బీఆర్ఎస్ పాలకులు పట్టించుకోలేదన్నారు. హైడ్రాతో త్వరలో ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లను సరిచేసి చెరువులను పునరుద్ధరిస్తాం – అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్కపల్లిలో ఘనంగా ఊర బోనాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో ఆదివారం గ్రామదేవతల బోనాల ఉత్సవాన్ని గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ముత్యాలమ్మ, కోటమైసమ్మ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో నైవేద్యాన్ని తీసుకొని బ్యాండు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా బొడ్రాయికి పూజలు నిర్వహించిన అనంతరం కోటమైసమ్మ, ముత్యాలమ్మ ఆలయాలకు చేరుకొని నైవేద్యాన్ని సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండు శేఖర్‌గౌడ్, సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, కల్లు తిరుతిరెడ్డి, కాస పర్వతాలు గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు నివాసంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26): మాడ్గుల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులు తమ మనవడు త్రిశాంక్‌ను చిన్ని కృష్ణుడి వేషధారణతో అలంకరించి మనుమరాలు వేదాన్సీ, కుటుంబీకులతో కలిసి కృష్ణాష్టమి వేడుకలను జరుపుకున్నారు. అంతకుముందు బికెఆర్ దంపతులు కుటుంబీకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి మనవడు త్రిశాంక్ చిన్నకృష్ణుడి వేషధారణ చూపరులను ముచ్చటగొలిపింది.



మనవడు త్రిశాంక్‌తో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి

## భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 26) : పట్టణంలోని పటేల్‌రోడ్డుకు చెందిన సాయికృష్ణ భార్య పిల్లలతో కలిసి బైక్‌పై హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని చేగూరు కూడలి వద్ద ఆదివారం వెనుక నుంచి లారీ ఢీ కొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో తల్లీకూతుళ్లు కావ్య(25), కూతురు అనన్య (1) అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం స్థానిక నేతలతో కలిసి షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బైక్ వెళ్తున్న వారిని మద్యం మత్తులో లారీని నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని శంషాబాద్ ఏసీపీ, కొత్తూరు సీఐతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానకి తక్షణ సాయంగా రూ.15వేలు ఎమ్మెల్యే అంధజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, విశ్వం అప్ప, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, నీరటి వాసు, పాల్గొన్నారు.

## కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26): ముదిరాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు, హైద్రాబాద్ తొలిమేయర్ కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ 131 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రం శ్రీశైలం జాతీయ రహదారిపై యూత్ అధ్యక్షులు కొర్వి సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎడ్ల బాబురావు ముదిరాజ్, కాకి రాములు,పులగాజుల జంగయ్య ముదిరాజ్,సంఘం సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తొలి మేయర్‌గా జర్నలిస్టుగా నగరానికి, సమాజానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా చైతన్య హక్కులు సాధించుకునే అవసరం ఎంతో అవసరం ఉందని తెలిపారు. పిట్టల మల్లేష్, మామిళ్ల ప్రవీణ్, రామచంద్రయ్య, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 26):లార్డ్స్ పాఠశాలలో 2010–11 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థుల సమ్మేళనం బడంగ్పేట్ లోని లార్డ్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. దాదాపు 13 సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ సమావేశమై తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అందరూ ఉన్నత స్థాయిలో ఉన్నామని దీనికి కారణం లార్డ్స్ పాఠశాల అనే విద్యార్థులు వారి కృతజ్ఞతా భావాన్ని తెలిపారు.ఈ సమ్మేళనంలో పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఆనాడు విద్యార్థులు తమ వద్ద విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు వారికి విద్యను అందించిన వారి అభ్యున్నతికి పాటుపడిన ఉపాధ్యాయులు డ్రైవర్లు ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్‌తో జర పైలం

**● ప్రకృతి వైపరీత్యాలు... పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలు ● వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తప్పనిసరంటున్న అధికారులు ● విద్యుత్ విషయంలో ప్రతి ఒక్కరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**



**గతంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన సైదోనిగడ్డ తండాకు చెందిన రైతు ( ఫైల్ ఫోటో)**

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 26) :వానాకాలం వచ్చిందంటే విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. విద్యుత్ విషయంలో ఆదమరిస్తే ప్రమాదాలు కొనితెచ్చుకున్నట్టే. వ్యవసాయదారులు విద్యుత్ బోరుబావులు, పంట పొలాల వద్ద విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేసి పంట సాగు చేస్తున్నారు. ఈ సమయంలో మోటార్ల వినియోగంలో రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదబారిన పడకుండా ఉండవచ్చు. ప్రైవేట్ వ్యక్తుల సహాయంతో వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఫీజులు, లైన్ మార్పిడి వంటి మరమ్మతులను చేయించకూడదని విద్యుత్ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సమయంలోనే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయని అధికారులు తెలుపుతున్నారు

**విద్యుత్ విషయంలో ప్రతి ఒక్కరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**




**విద్యుత్ ప్రమాదానికి కారణమైన విద్యుత్ వైరు ( ఫైల్ ఫోటో)**

రైతులు, కౌలు రైతులు తమ పంట పొలాల వద్ద విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్న విషయంపై విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలి. పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఏబీ స్విచ్ పూర్తిగా నిలిచిపోకపోతే విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని, ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేయవలసి వస్తే తప్పనిసరిగా విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించి వారితోనే మరమ్మతులు చేయించుకోవాలని సంబంధిత శాఖ అధికారులు తెలుపుతున్నారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలి. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా పాత భవంతులు, రేకుల షెడ్లలో నివసించేవారు, ఇంట్లో విద్యుత్ వైర్లతో జాగ్రత్త వహించాలి. విద్యుత్ మోటర్ల వద్ద విద్యుత్ సరఫరా లోపం ఉంటే ఎలక్ట్రిషయన్ తో మాత్రమే సరి చేయించుకోవాలి. ఎలాంటి పరిజ్ఞానం లేకుండా సొంతంగా మోటార్లను వర్షాకాలంలో ముట్టుకోవద్దు. విద్యుత్ స్తంభం నుంచి మోటారుకు కరెంటు నేరుగా సరఫరా కాకుండా మధ్యలో ఫీజు బాక్స్ కు స్టార్టర్ తప్పనిసరిగా ఉండాలి. విద్యుత్ సరఫరాలో లో వోల్టేజ్ దృష్టిలో ఉంచుకొని సరైన ఫీజు వేయాలి. మోటార్ వద్ద ఫీజులు ఇండికేటర్ బల్బులు స్టార్టర్ ను ఒక చెక్కపై బిగించుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇనుప డబ్బాలపై, డబ్బాలలో బిగించకూడదు. మోటార్ పనిచేయని సమయాల్లో చేతితో తాకకూడదు. టెస్టర్ను ఉపయోగించి మాత్రమే విద్యుత్ సరఫరా అవుతుందా లేదా అని పరీక్షించాలి. విద్యుత్ స్తంభాల నుంచి వ్యవసాయ మోటారుకు మధ్య ఎక్కువ దూరం ఉండకుండా చూసుకోవాలి. ఎక్కువ దూరం ఉంటే గాలులు వీచినప్పుడు వాటి మధ్య ఉండే సర్వీస్ వైరు వదులై మోటర్ మీద ప్రభావం చూపుతుంది. రైతులు ఉపయోగించే విద్యుత్ పరికరాలను విద్యుత్ శాఖ నిబంధనల మేరకు వినియోగించుకోవాలి. తాత్కాలిక కనెక్షన్లతో మోటర్లు నడపకూడదు.

**వర్షాకాలంలో చేయకూడని పనులు...:**

- వర్షం పడుతుంటే విద్యుత్ స్తంభాలను తాకొద్దు.
- నీటిలో పడిన విద్యుత్ వైర్ల జోలికి వెళ్లొద్దు.
- తడిచేతులతో, తడి బట్టలతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవద్దు.
- స్విచ్ బోర్డులు, పిల్లలకు అందనంత ఎత్తులో ఉంచాలి.
- స్తంభం, ట్రాన్స్ఫార్మర్, ఎర్త్ వైర్ల వద్ద మూత్ర విసర్జన చేయొద్దు.
- భవన నిర్మాణ పనులు చేసేటప్పుడు విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలి.
- కరెంటు సరఫరా లేదని.. నేరుగా విద్యుత్ మరమ్మతులు చేయరాదు.

**విద్యుత్ షాక్ తో గేదె మృతి :**



**ఆదివారం సాయంత్రం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన గేదె**

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని నాలుగవ వార్డులో నివాసముంటున్న వేముల నాగిరెడ్డి అనే రైతుకు చెందిన గేదె ఆదివారం విద్యుత్ షాక్ తో మృతి చెందిందని రైతు వేముల నాగిరెడ్డి తెలిపారు. తన వ్యవసాయ పొలంలో ఉన్న విద్యుత్ వైరు తెగి గేదె మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందిందని గేదె విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని రైతు నాగిరెడ్డి తెలిపారు.

**జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి...: విద్యుత్ శాఖ అధికారులు**

ప్రజలు పంట పొలాల్లో విద్యుత్ సమస్యలు వస్తే సంబంధిత ఏఈ కానీ, లైన్ మేన్ కు కానీ సమాచారం ఇచ్చి మరమ్మతులు చేయించుకోవాలి. విద్యుత్ వినియోగదారులు ప్రైవేట్ ఎలక్ట్రిషన్లను ఆశ్రయించి ప్రమాదాలను కోరి తెచ్చుకోవద్దు. మీ ప్రాంతాల్లోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది 24 గంటలు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకై విద్యుత్ శాఖ భద్రతాపరమైన సలహాలు, సూచనలు తప్పక పాటించాలి. వర్షం, ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు టీవీ, ఫ్రిజ్, కంప్యూటర్స్, ఏసీ స్విచ్ లు ఆఫ్ చేయాలి. లేకుంటే వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరూ విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలి.

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించండి మహాప్రభో

**● సంవత్సరాలు గడుస్తున్న మన ఊరు మనబడి పాఠశాల బిల్లులు రాణి వైనం**
**● తెచ్చిన అప్పులు తీర్చలేక నానా తంటాలు పడుతున్న పాఠశాల స్కూల్ చైర్మన్లు**



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26): దోమ మండలపరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ముద్దం అనంతయ్య యాదవ్ వ్యక్తి బొంపల్లి గ్రామహైస్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ స్కూల్ అభివృద్ధి లో భాగంగా గత కేసీఆర్ ప్రభుత్వంలో హై స్కూల్ ప్రైమరీ స్కూల్ అభివృద్ధిలో మన ఊరు మనబడి కార్యక్రమం ప్రారంభించింది. ఈయన హై స్కూల్ వర్క్ ప్రారంభించి పూర్తి చేశాడు. ఈ స్కూల్ పనులు చేసేందుకు డబ్బులు లేక తన భార్య బంగారు నగలు తాకట్టుపెట్టి రూ. 7 లక్షలు తీసుకొచ్చి కొన్ని సొంత డబ్బులు పెట్టుబడి పెట్టాడు హై స్కూల్ పని మొత్తం పూర్తి అయ్యి ఒక సంవత్సరం అవుతుందిఅన్ని ఈ పనులకు అధికారులు ఎం బి రికార్డు కూడా చేశారు. బిల్లు రాగానే నగలు విడిపించుకోవచ్చని అనుకున్నాడు. నెలలు సంవత్సరాలు దాటిన బిల్లు జాడలేదు. ఇంతలోనే తన పదవి కాలం పూర్తయింది తాకట్టు పెట్టిన నగలు విడిపించుకోలేక తెచ్చిన డబ్బులకు వడ్డీ కట్టలేక నరకయాతన అనుభవిస్తున్నాడు. బిల్లు కోసం అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నాడు. మాపో అంటూ అధికారులు చెబుతుండడంతో కాలయాపన తప్ప బిల్లు రావడం లేదు. ఆనాటి ప్రభుత్వం చేసిన పనులకు అతి త్వరగా బిల్లు మంజూరు చేసింది కానీ ఈ ప్రభుత్వంలో పనులు పూర్తి చేస్తే బిల్లులు ఇవ్వని పరిస్థితుల లో ఉంది తీరా అప్పులు చేసి సకాలంలో పనులు పూర్తి చేస్తే బిల్లులు ఇవ్వని పరిస్థితి నెలకొన్నది. బిల్లు రాని యెడల ఆత్మహత్య చేసుకోవడం మేలు అని అంటున్నాడు. ప్రభుత్వం అధికారులు స్పందించి పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని బొంపల్లిహై స్కూల్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ ముద్దంఅనంతయ్య యాదవ్ తెలిపారు.

# అరుంధతిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**● శ్రీకృష్ణ, గోపిక వేషాదారణలో ఆక్కటుకున్న విధ్యార్థులు**




**అరుంధతి పాఠశాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.**

కీసర,మేజర్‌న్యూస్: కీసర అరుంధతి పాఠశాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు పాఠశాల యాజమాన్యం వైభవంగా నిర్వహించారు. సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని చిన్నారి విధ్యార్థులు శ్రీకృష్ణ, గోపిక వేషాదారణలో పాఠశాలకు వచ్చారు. పాఠశాల వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉట్టికొట్టారు. కృష్ణుని ఆలంకరణలో ఉన్న చిన్నారులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం హారతులు పట్టగా ఆ కార్యక్రమం ఆక్కడి వారిని ప్రత్యేకంగా ఆక్కట్టుకుంది. కార్యక్రమంను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ ఈ.దశరథ మాట్లాడుతూ విధ్యార్థులకు బాల్యం నుండే భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించే దిశగా తమ పాఠశాల విధ్యావిధానం ఉంటుందని ఆయన తెలియజేశారు. శ్రీకృష్టాష్టమి వేడుకల్లో చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతో ఆక్కటుకున్నాయని ఆ ఉత్సహంతో పాఠశాల్లో మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# శ్రీ వివేక వాణి విద్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**శ్రీకృష్ణ వేశాధారణలో చిన్నారులు**

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26): వికారాబాద్ పట్టణంలోని శ్రీ వివేక వాణి విద్యాలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ గాయత్రీ లక్ష్మణ్ పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణుడు కారణజన్ముడని దుష్టశిక్షణ శిష్టరక్షణ చేయడానికి దశావతారా లలో శ్రీకృష్ణ అవతారం ఒకటని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులు శ్రీకృష్ణ ఆదర్శంగా తీసుకొని చిలిపి పనులతో మంచి జరిగేలా చేయాలని ఆయన కోరారు. శ్రీకృష్ణుడు చిన్నతనం నుండే అనేక మంది రాక్షసులను సంహరించాడని తెలిపారు. విద్యార్థులు కూడా శ్రీకృష్ణుని ఆదర్శంగా తీసుకొని చెడు గుణాలకు దూరంగా ఉండి మంచి గుణాలు అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ఎం నాగయ్య నాయకులు ఎం లక్ష్మణ్, బి శ్రీకాంత్, సంతోష్ కుమార్, పాఠశాల పేరెంట్స్ మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేకట్లరాయుళ్లు అరెస్టు

**● రూ. 7800 స్వీచ్ 9 మంది అరెస్ట్**



**పట్టుబడ్డ పేకాటారాయుళ్లు.**

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 26): కరణ్ కోన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐటిఐ కాలేజీ సమీపంలో పేకాట ఆడుతున్నా వారిని పోలీస్‌లు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ విఠల్ రెడ్డి బృందం చాకచక్యంగా వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. వారి నుండి రూ. 7800, మూడు బైకులు, ఆరు సెల్ఫోన్లు సీజ్ చేసినట్లు ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపారు. 9 మందిని అరెస్టు చేసి విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# కల్తీ కల్లు బాధితులకు కాంగ్రెస్ నేతల భరోసా కరువు

● అస్వస్థతకు గురైన పీరంపల్లి గ్రామస్తులను పలకరించని కాంగ్రెస్ నాయకులు ● అధికార పార్టీ నాయకులపై మండిపడుతున్న గ్రామస్తులు

● సంఘటనపై స్పందించి బాధితులను పరామర్శించిన బీజేపి, బీఆఎస్, ప్రజా సంఘాల నాయకులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26)ః గత వారం రోజుల నుండి పీరంపల్లిలో కలం కలం రేపుతున్న కల్తీ కల్లు ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతుంది. కల్తీ కల్లు ఘటనలో ఒకరు మృతి చెందగా మరో 50 మంది అస్వస్థతకు గురి అయ్యారు. ఇందులో ఆసుపత్రులలో చికిత్స చేసుకొని కోలుకున్న గ్రామస్తులు కొందరు ఇంటికి వెళ్లగా మరి కొందరు హైదరాబాద్‌లోని పలు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. పీరంపల్లి గ్రామంలో ఒకే సారి 50 మందికి పైగా అస్వస్థతకు గురి కావడంతో స్థానిక గ్రామీణ ప్రాంత ప్రజలు ఉల్లిక్కిపడ్డారు. ఈ ఘటన వారం రోజుల నుండి హాట్ టాఫిగా మారింది. ఈ అస్వస్థతకు గురి కావడానికి గల కారణం ఏమిటో గ్రామ ప్రజలందరికి తెలుసు ఇందులో ఎలాంటి సందేహం లేదు. కాని ఈ ఘటనను పక్కదారి పట్టించేందుకు కొన్ని దృష్టశక్తులు నానా పైరావీలు చేశారు. ఇందులో ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ ఘటనను పక్కదారి పట్టించేందుకు నానా తంటాలు పడిననట్లు ఆరోపణలు మెండుగానే ఉన్నాయి. దీనికి నిదర్శనం ఒక్కోక్క శాఖకు చెందిన అధికారులు ఒక్కో విధంగా వివరణ ఇవ్వడంతో అనుమానాలకు బలం చేకూరుతుంద.ఇ ఈ కల్తీ కల్లు వ్యవహారం జరిగి వారం గడుస్తున్నా ఇప్పటి కూడా దీనికి గల కారణాలను ఎక్సైజ్ అధికారులు వెల్లడించకపోవడం గమనార్హం.

**పరామర్శించిన బీజేపి, బీఆఎస్ నాయకులు**

రాష్ట్ర వ్యాప్తంగా పీరంపల్లిలో కల్తీ కల్లు ఘటన తీవ్ర దుమారంరేపింది. ఇందులో ఒకే సారి 50 మంది అస్వస్థతకు గురి కావడం 1 మృతి చెందడం.. మరో కొంత మంది పరిస్థితి విషమంగా ఉండడం అంటే చిన్న విషయం కాదు. ఈ ఘటన జరిగి నాటి నుండి అనేక మంది ప్రజా ప్రతినిధులు స్పందించి బాధితులకు భరోసాను కల్పించారు. అందులో ముఖ్యంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సభితా ఇంద్రారెడ్డి, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. 3 రోజుల క్రితం ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నేరుగా మిషన్‌ఆసుపత్రులలో చికిత్స పొందున్న బాధితులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. కల్తీ కల్లు తయ్యారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**కనిపించని కాంగ్రెస్ నాయకుల భరోసా..**

రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన కల్తీ కల్లు ఘటనకు అదికార పార్టీ నాయకులు స్పందించకపోవడంపై కాంగ్రెస్ నాయకులపై తీవ్రమైన విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అస్వస్థతకు గురైన బాధితులను ఒక్క కాంగ్రెస్‌నాయకుడు కూడా పలకరించిన పాపాన పోలేదు. ఈ ఘటన జరిగి వారం గడుస్తున్న ఇప్పటి వరకు ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా స్పందించి తమ ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్న సందర్భాలు లేవని గ్రామస్తులు అసహానం వ్యక్తం చేస్తున్నారు. తమ ఓట్లు వేసి గెలిపించిన పార్టీ నాయకులు తము ఆపదలో ఉన్నప్పుడు పట్టించుకోకపోవడం బాధకరం అని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులే తమ కష్ట సమయాల్లో పట్టించుకోకపోతే మా బాధలు ఎవ్వరికి చెప్పుకోవాలని మండిపడుతున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పీరంపల్లి గ్రామంలో ఇంత పెద్ద ఘటన జరిగితే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పట్టించుకోకపోవడం విడ్డూరమని గ్రామస్తుల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అండదండలతో విచ్చలవిడిగా కబ్జాలు

● రాత్రికి రాత్రే తుమ్మల చెరువు కనుమరుగు

● 8 ఎకరాల చెరువు కబ్జా ● పహడీ షరీఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అందేలా శ్రీరాములు

● మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అండదండలతో విచ్చలవిడిగా కబ్జాలు ●అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం

● హైడ్రాను తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయాలి, కానీ సామాన్యులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు-అందేలా శ్రీరాములు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 26):రాత్రికి రాత్రే చెరువులు కుంటలు మాయమవుతున్నాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ కి చెందినటువంటి 8 ఎకరాల తుమ్మల చెరువు రాత్రికి రాత్రి మాయం చేశారని అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు.తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్లో మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్ తో కలిసి అందేలా కంప్లైంట్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా



శ్రీరాములు మాట్లాడుతూ.మహేశ్వరం నియోజకవర్గంలో అనేక చెరువులు,కుంటలు కబ్జాకు గురవుతున్నాయని, దాదాపుగా 15 సంవత్సరాల నుండి ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అండ దండలతో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్ పల్లి మున్సిపాలిటీలలో వారి అనుచరులు చెరువులను విచ్చలవిడిగా కబ్జాలు చేశారని, వీటిపై మా పార్టీ వాళ్లు పలుమార్లు ఎమ్మార్వోలకు, కమిషనర్లకు,కలెక్టర్లకు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి ఫిర్యాదులు చేసిన వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మళ్లీ ఇదే పరిస్థితి పునరావృతం అవుతున్నాయని, దీనికి నిదర్శనమే 8 ఎకరాల తుమ్మలచెరువు రాత్రికి రాత్రి మాయమైపోవడం,గతంలో ఈ నియోజకవర్గానికి సంబంధంలేని వ్యక్తి చేతుల్లో ఈ ప్రాంతం చాలా నష్టపోయింది మళ్లీ ఇప్పుడు ఈ నియోజకవర్గానికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తి భూసేకరణ ఇన్చార్జిగా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్నారు మళ్లీ ఈ ప్రాంతం వారు చాలా నష్టపోతారని అన్నారు. హైడ్రా కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అమలు కావాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నానని,కానీ సామాన్యులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ శివకుమార్ గౌడ్, కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి, రాజామోని రాజు ముదిరాజ్, జాపాల సుధాకర్, బిజెపి సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, మహేందర్ గౌడ్, స్వామి గౌడ్, వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి





మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 26)ః సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని పలు కాలనీలలోని ఘనంగా జరుపుకున్నారు. కాలనీవాసులు పెద్దసంఖ్యలో తమ తమ పిల్లలకు కృష్ణుడి వేశాధారణ గావించి పూజలు నిర్వహించారు. కులం మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమ పిల్లలను రాధ క్రిష్ణులుగా అలంకరించి సంబురపడ్డారు. పలు ఇస్కాన్ టెంపుల్స్‌లో అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించి కృష్ణుడికి అభిషేకాలు నిర్వహించి బజనలతో పూజలు నిర్వహించి అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు.

## చేవెళ్లలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**శ్రీకృష్ణుడి, గోపికల వేషాధారణలో**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26)ః చేవెళ్ల మండల కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలోని ఆయా గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులను తల్లిదండ్రులు గోపిక, కృష్ణ వేషధారణలతో అలంకరించారు. చిన్నారులు చేసిన చిలిపి చేష్టాలను తల్లిదండ్రులు చూసి సంతోషపడ్డారు. బుడి బుడి అడుగులు, చేతిలో ఫ్లూట్‌తో ముద్దుముద్దుగా అల్లరి చేస్తూ నృత్యాలు చేశారు. కృష్ణ, గోపికలు చేస్తున్న నృత్యాలను చూసి వారి తల్లిదండ్రులు సంబరపడ్డారు.

## కొర్వి కృష్ణ స్వామిముదిరాజ్ జయంతి వేడుకలు



**కృష్ణ స్వామి జయంతి వేడుకలలో నాయకులు**

కుల్కచర్ల మేజర్ న్యూస్(ఆగష్టు26):సమ సమాజ స్థాపన కోసం హర్నిశలు కృషి చేసిన మహానతమైన మహోన్నతమైన వ్యక్తి కొర్వికృష్ణ స్వామిముదిరాజ్ అని రాష్ట్ర ముదిరాజ్ సంఘంయువజన ఉపాధ్యక్షుడుఎంవి బుగ్గయ్య ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో కృష్ణ స్వామి ముదిరాజ్131వజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ సాహిత్యసంపదను సంరక్షించడా మేధ్యేయంప్రజల్లో జాతి సంపాదన కాపాడేందుకు తన రచనలద్వారా ప్రతిష్మాత్మకమైనఆలోచన భావజాలాన్ని వ్యాప్తి చేయడానికి(కృష్ణ స్వామి ముదిరాజ్ మెమోరియల్ ట్రస్ట్ పేరుతో ట్రస్ట్)ను ఏర్పాటుచేశారు.2000 సంవత్సరంకృష్ణస్వామి ముదిన్ సెలబ్రేషన్స్ కుహైదరాబాద్ కు25ఏళ్ల పాటు కార్పొరేటర్‌గా సేవలందించిన ప్రముఖ రాజకీయవేత్త హైదరాబాద్ నగరానికి తొలి మేయర్ విశిష్ట పనితీరుతో ప్రముఖరాజకీయవేత్త భారత స్వాతంత్ర ఉద్యమంయొక్కముసాయిదా రూపకల్పన కోసం భారతదేశంజాతీయంగా ఎంపిక చేయబడిన18సభ్యులప్యానెల్ సభ్యుడుగావిద్యావేత్త ప్రముఖపాత్రికేయుడు ప్రసిద్ధ సాహిత్య రచనలద్వార సమసమాజ స్థాపన కోసం(పిక్టోరియల్ హైదరాబాద్ రెండు సంపుటలలో)రచనలుచేసిముదిరాజ్ జాతి చరిత్ర యావత్ భరతావనికితెలియపరిచారు.ఈ కార్యక్రమంలోఏఐటిఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షుడు జానకిరాంచౌహన్,పిఎస్పీఎన్ రాఘవేందర్ గౌడ్, ముదిరాజ్ సంఘంనాయకులు,మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ తుప్పలివెంకటేశం,మైనార్టీ జిల్లా అధ్యక్షుడుమహమ్మద్ రుహ్మద్దీన్,దళిత సంఘాలనాయకులువినోద్ కుమార్,మహేష్ జానీ,రవి,ప్రవీణ్,రమేష్,గిరిజన సంఘాల నాయకులు,తదితరులుపాల్గొన్నారు.

# ప్రశ్నార్ధకంగా నల్లచెరువు..?

– అధికారుల సమన్వయంతో కూచించకపోతున్న నల్లచెరువు – నార్సింగి గ్రామంలో నల్లచెరువును కబ్జా చేస్తున్న కార్పొరేట్ కంపెనీలు – చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు – **11.30** ఎకరాల నుంచి **6** ఎకరాలకు కూచించుకుపోయిన నల్లచెరువు – చెరువు చుట్టూ ఆకాశాన్ని తాకె బడా నిర్మాణాలు – నల్ల చెరువు కాపాడాలని కోరుతున్న స్థానికులు – నల్లచెరువుని కాపాడాలని అలుపెరగని పోరాటం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు జల్లి వెంకటేష్, ముదిరాజ్





నల్ల చెరువును కాపాడాలని కోరుతున్న జల్లి వెంకటేష్ ముదిరాజ్

గండిపేట్, మేజర్ న్యూస్(26) : అధికారుల సమన్వయ లోపంతో చెరువులు అన్యాక్రాంతం అవుతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు కాసుల కక్కుర్తితో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. ఎకరాలకు ఎకరాలు ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, నాళాలు ఇలా వేటిని వదలకుండా నిర్మాణాలను చేపడుతున్నారు. రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ విభాగాల అధికారులు సమన్వయన్ని కోల్పోవడంతో చెరువులు కబ్జాకు గురవుతున్నాయి. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి గ్రామంలో నల్లచెరువు రోజురోజుకి కబ్జాదారుల కబ్జాలతో కుచించుకుపోతుంది. నల్లచెరువు సర్వేనెంబర్ 175 లో విస్తరించి ఉంది. గతంలో నల్లచెరువు 11.30 ఎకరాలు ఉండగా ప్రస్తుతం ఆరు ఎకరాల వరకే పరిమితం కావడం గమనార్హం. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోట్లల్లో భూములు ధరలు పలుకుతున్న నేపథ్యంలో నల్ల చెరువు కబ్జాల బారినపడి నలిగిపోతుంది. ఇంత జరుగుతున్న ఇరిగేషన్ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వర్షం కురిస్తే చెరువులోకి నీరు రావలసిన తూములను సైతం కబ్జాలకు పాల్పడి నిర్మాణాలను చేపట్టారు. దీంతో వర్షపు నీరు ఎటు పోలేక కాలనీలకు చేరుతుంది దీంతో కాలనీలో జలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కార్పొరేట్ సంస్థలు చెరువు చుట్టుపక్కల చేరి పూర్తిగా కబ్జాలు చేసి నిర్మాణాలు చేపట్టారు. అడ్డుకునేందుకు ఎవరైనా వచ్చిన వారికి ముడుపులు కట్టబెట్టి నోరు మూపిస్తున్నారు. అపార్ట్మెంట్ లను తూములపై నిర్మించి ఆ తూములలో డ్రైనేజీ ని కలుపుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో నల్లచెరువు రోజురోజుకు అక్రమ నిర్మాణాల బారినపడి చెరువు పూర్తిగా అన్యక్రాంతం అవుతుంది. ఇప్పటికైనా ఇరిగేషన్, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు చొరవ చూపించి నల్లచెరువును కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు ఇచ్చింది ఎవరు..? నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నల్లచెరువులో చేపడుతున్న నిర్మాణాలకు అనుమతులు ఎవరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నల్లచెరువును కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతుంటే ఇరిగేషన్ రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రజలు మండిపుతున్నారు. అనుమతులు ఎవరు ఇవ్వకుండానే నిర్మాణాలను ఎలా చేపడతారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కబ్జాలపై అలుపెరగని పోరాటం చేస్తాం : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి వెంకటేష్ ముదిరాజ్రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్తగా ఏర్పాటు చేసిన హైడ్రా శాఖను వెంకటేష్ ముదిరాజ్ అభినందించారు. హైడ్రా శాఖ పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఓ ఆర్ ఆర్ పరిధిలోని అనేక చెరువులు కుంటలలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారని అన్నారు. వీటితోపాటు హైడ్రా అధికారులు నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నల్లచెరువు దృష్టి సారించాలని కోరారు. గతంలో





నల్లచెరువులోని నీటిని చుట్టుపక్కల ప్రాంతాల వారు నిత్యవసరాలకి వాడుకునే వారని గుర్తు చేశారు. ఈ చెరువుని కాపాడుకోవడం వలన చుట్టుపక్కల ప్రాంతాల వారికి భూగర్భ జలాలు అంతరించిపోకుండా ఉంటాయని అన్నారు. దీంతోపాటు ఈ నల్లచెరువు మీదనే తమ ముదిరాజ్ కులస్తుల చేపల వ్యాపారం చేస్తూ బ్రతుకుతున్నామని అన్నారు. దీంతోపాటు నార్సింగ్ మున్సిపాలిటీలో కొత్తచెరువు, కైతాన్ కుంట, ముష్కిన్ చెరువు, చిన్న చెరువు, పెద్ద చెరువు, ఇలా పదుల సంఖ్యలో చెరువులు కుంటలు నాళాలు ఉన్నాయని వాటన్నిటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు. గత పాలకులు చేసిన అక్రమాలకు రాష్ట్రంలో ఎన్నో చెరువులు అంతరించిపోయాయని గుర్తు చేశారు. గతంలో నల్లచెరువును కబ్జా చేయడానికి అధికార పార్టీ నాయకులు చాలా ప్రయత్నాలు చేశారని. ఆ క్రమంలో చెరువుని రక్షించే సమయంలో తమపై చాలా కేసులు కూడా పెట్టారని గుర్తు చేశారు తమ ప్రాణాలకు తెగించి చెరువుని కాపాడమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నల్లచెరువును కాపాడాలని కోరారు.

## గండిపేట్ మండల పరిధిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు











గండిపేట్, మేజర్న్యూస్ (ఆగస్టు 26) : గండిపేట్ మండల పరిధిలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలల్లో చిన్నారుల చేత శ్రీకృష్ణుడి, గోపికల వేషాధారణలో అందరినీ మంత్రముగ్దులను చేశారు. నాగార్జున గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ శారదా విద్యానికేతన్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కౌన్సిలర్ ఉషారాణి, కాంగ్రెస్ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్ లు హాజరయ్యారు. చిన్నారులు కృష్ణుని వేషధారణలో ఎంతో అందంగా ఉన్నారని పిల్లలకు చదువుతోపాటు మన పండుగలు విశిష్టతను తెలిపే ఇలాంటి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గుర్రంగూడ ఆదిత్య నగర్ ఫేస్ 3 అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 26): మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ ఆదిత్య నగర్ ఫేస్ త్రీ కాలనీవాసుల మద్దతుతో అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.అధ్యక్షులుగా పగిడోజు ప్రవీణ్ చారి, ఉపాధ్యక్షులుగా సాపావట్ దేవేందర్ ఐ. భారతి శంకర్,ఎన్. యాదేశ్వరి యాదగిరి చారి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలాజీ, జాయింట్ కార్యదర్శి ఎస్. సరోజా మధు నాయక్, కోశాధికారి జె. సురేందర్ నాయక్ లా తో అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదిత్య నగర్ నూతన అసోసియేషన్ కమిటీ సమక్షంలో స్థానిక కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కాలనీ సమస్యలు తీర్చిదిద్దవలెనని పేర్కొన్నారు. గడ్డం లక్ష్మారెడ్డి సానుకులంగా స్పందించి ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులుగా ఎస్. నరేందర్, కే. శంకర్, పి. మహేష్, హరికృష్ణ, ఉపేంద్ర చారి, మధు నాయక్, ఏసు కృష్ణ, యెన్. భాస్కర్, బుచ్చిరెడ్డి, మాచర్ల ఈదయ్య, ఎస్. జైపాల్, ఎం. కౌజేశ్వర్, సంతోష్ చారి, రామూర్తి యాదవ్, గౌరవ సలహాదారులుగా రఘునాయక్, నా రోజు యాదగిరి చారి, వలపు దాసు నరేష్, ఆర్.రమేష్, డి. నరేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ స్కూల్లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

– శ్రీమతి వెలగపూడి విమలావతి మెమోరియల్ శ్రీ సరస్వతి శిశుమందిర్ షాబాద్



షాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 26) :శ్రీ కృష్ణాష్టమి వేడుకలను షాబాద్ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని నమలాపల్లి శివకుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయగా ప్రధాన ఆచార్య ముద్దమల్ల రమేష్ శ్రీకృష్ణుని జీవిత విశేషాలను వివరించారు. విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణులు, గోపికల వేషధారణ లో అలరించారు. చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టడం పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో గోపికలు 15 మంది, కృష్ణులు 20 మంది, పోషకులు 20 మంది, విద్యార్థులు, ఆచార్యులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శాంతి పాఠం తో కార్యక్రమం ముగిసింది.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కందుకూరు, మేజర్న్యూస్ (ఆగస్టు 26): శ్రీ కృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని సోమవారం కందుకూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు కృష్ణుడు, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు.మండలంలోని పలు గ్రామాలలో ఉట్టి కొట్టి వేడుకలను జరుపుకున్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 26):తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా బోనాల పండుగను కలిసిమెలిసి జరుపుకోవాలని ఆయన కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటి 5వ వార్డు పరధిలోని నవచైతన్య కాలనీలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వస్పుల జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు ఎమ్మెల్యే, జడ్‌పి మాజీ వైస్ చైర్మన్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు స్థానిక నాయకులతో కలిసి వారు మైసమ్మ దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులంతా సుభిక్షంగా వుండేలా గ్రామదేవతలకు ప్రజలు బోనాలతో నైవేద్యాన్ని సమర్పించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమన్నారు. గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వస్పుల జంగయ్య అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అదే విధంగా ఆమనగల్లు మున్సిపాలిటితో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ప్రజలు బ్యాండు వాయిద్యాలు, డి.జె సౌండ్ మోతల మధ్య పోతురాజుల విన్యాసాలు, మహిళల పూనకాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఒగ్గు మహేష్, కాంగ్రెస్ నాయకులు జంతుక జానయ్య, జంతుక యాదయ్య, పులికంటి పెద్ద మైసయ్య, జగన్, కాలె మల్లయ్య, పులికంటి చిన్నమైసయ్య, కొమ్ము వెంకటయ్య, జంతుక రాజు, వస్పుల శ్రీశైలం, వస్పుల శ్రీకాంత్, జంతుక కృష్ణ, జంతుక సురేష్ కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆమనగల్లు రజకసంఘం ఆధ్వర్యంలో మడేలయ్య, ఈదమ్మ బోనాలు, గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠ మహేశ్వరస్వామి బోనాలతో పాటు వడ్డెర సంఘం, వివిధ కులసంఘాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

# వర్తమాన రాజకీయాల్లో యువతదే కీలకభూమిక

★బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎర్రొల్ల రాఘవేందర్‌ను సత్కరించి అభినందించిన తాజా మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్



కద్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26): వర్తమాన రాజకీయాల్లో యువతదే కీలకభూమిక అని కద్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపేందుకు యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కద్తాల్ మండల కేంద్రానికి చెందిన ఎర్రోల్ల రాఘవేందర్ బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం వివిధ గ్రామాల బహుజన సంఘాల నాయకులు, కార్యకర్తలతో కలిసి దశరథ్‌నాయక్ పూలమాలలు, శాలువాలతో రాఘవేందర్‌ను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. అట్టడుగువర్గాల అభ్యున్నతికి యువత కృషి చేయాలని దశరథ్‌నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఎంపిటిసి ప్రియారమేష్, నాయకులు నర్సింహ్మా, లాయక్ అలీ రమేష్ , మహేష్, రామకృష్ణ, అంజి, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 26): అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు. కందుకూరు మండల కేంద్రానికి చెందిన ఆదిత్యశర్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కందుకూరు ఉన్నత పాఠశాలలో చదువుకున్న తన పదవ తరగతి (2002-03) బ్యాచ్ విద్యార్థులు ఆదిత్యశర్మ కుటుబాన్ని పరామర్శించి రూ. 16 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ.. చిన్న వయసులో మిత్రుని కోల్పోవడం చాలా బాధకరమాన్నారు. స్నేహితుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో పదవ తగరతి మిత్రులు ఆంజనేయులు, శివలింగా చారీ, మనోహర్,రమేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆటోడ్రైవర్ మృతి

★సీతారాంనగర్‌తాండలో విషాదం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26): బ్రతుకుదెరువు కొరకు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న ఆమనగల్లు మండలం సీతారాంనగర్‌తాండకు చెందిన బానావత్ వెంకటేష్ అనే వ్యక్తి ఆదివారం హైద్రాబాద్ నీమ్స్ ఆసుపత్రి ఎదుట అర్ధరాత్రి గుండెపోటుకు గురై ఆటోలోనే మృతిచెందినట్లు తాండవాసులు తెలిపారు. ఈమేరకు ప్రచారమాధ్యమాల ద్వారా విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబీకులు, తాండవాసులు హుటాహుటిన హైదాబాద్‌కు చేరుకున్నారు. కాగా గుండెపోటుకు గురై మృతిచెందిన వెంకటేష్ పార్థీవదేహానికి పోస్టుమార్టం అనంతరం సోమవారం సాయంత్రం స్వస్థలమైన సీతారాంనగర్‌తాండకు వెంకటేష్ మృతదేహం చేరుకోవడంతో ఒక్కసారిగా తాండలో విషాదం నిండింది. మృతుడి బంధువులు, కుటుంబీకులు, తాండవాసుల రోధనల మధ్య సాయంత్రం వెంకటేష్ అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య శిల్ప, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తాండవాసులు తెలిపారు.

# మీర్పేట్‌లో అక్రమ కట్టడాలను అరికట్టాలని కెఎల్‌ఆర్‌కు వినతి

★ బిజెపి కార్పొరేటర్లు నీల రవి నాయక్, ఇంద్రావత్ రవి నాయక్ తో పలువురు




బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 26): మీర్పేట్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కె ఎల్ ఆర్ ను మర్యాదపూర్వం కలిసి మీర్పేటలోనీ చెరువుల లో అక్రమాలను అరికట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ కార్పొరేషన్ లో మూడు చెరువులు పెద్ద చెరువు, చందన చెరువు మంత్రాల చెరువు అట్టి చెరువుల ప్రభుత్వ స్థలాలను నాళాలను కబ్జాదారుల నుండి కాపాడాలని కబ్జా చేసిన వాటిని తొలగించే ప్రభుత్వ భూమి సాదినం చేసుకోవాలని మాజీ శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మీర్పేట్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, ముత్తంగి కరుణానిధి, కొంద్ర గౌరీ శంకర్, కలిసి వినతి పత్రం సమర్పించారు. కేఎల్ఆర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే కబ్జాకు గురైనటువంటి స్థలాలను తొలగించి ఎంతటి వారినైనా కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# చటాన్‌పల్లి సూరమోని చెరువులో చేపల మృత్యువాత

– ప్రయాగ్ కన్స్యూమర్ పరిశ్రమ ఎదుట మత్స్యకారుల ఆందోళన





షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 26) : పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థ్యాలను, ప్రమాద రసాయనాలను చెరువులోకి మళ్లించడంతో అందులోని చేపలు మృత్యువాత పడిన సంఘటన షాద్‌నగర్ మున్సిపాలిటీ చటాన్‌పల్లిలో గల సూరమోని చెరువులో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే... సూరమోని చెరువులో చేప పిల్లలు మృతి చెందిన విషయాన్ని గుర్తించిన మత్స్యకారులు ప్రక్కనే ఉన్న ప్రయాగ్ కన్స్యూమర్ కేర్ ప్రైవేటు లిమిటెడ్ చాక్లెట్ పరిశ్రమ విడుదల చేస్తున్న వ్యర్థాలు, ప్రమాదకర రసాయనాలలే చేపల మృతికి కారణమని మత్స్యకారులు చాక్లెట్ పరిశ్రమ ముందు ఆందోళన దిగారు. ఈ సందర్భంగా పలువురు మత్స్య సహకార సంఘం నాయకులు మాట్లాడుతూ.. మత్స్యకారులు మత్స్య సంపదపై ఆధారపడి కుటుంబాలను నెట్టుకొస్తున్న తమ జీవన విధానంపై పరిశ్రమ నుంచి విడుదల అవుతున్న కాలుష్య వ్యర్థాలు శాపంగా మారాయన్నారు. పరిశ్రమ నిర్వాహకులు దిగివ చ్చి నష్టపరిహారం చెల్లించి తమకు న్యాయం చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. దీంతో స్పందించిన పరిశ్రమ నిర్వాహకులు ఆందోళనకారులతో చర్చలు జరిపి మూడు రోజుల్లో నష్టపరిహారం చె ల్లించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన సద్దుమనిగింది. అయితే చాలా వరకు చెరువుల్లోకి పరిశ్రమలు విడుదల చేస్తున్న కాలుష్యాన్ని, వర్థాలను తిన్న ఆ చేపలను ప్రజలు తింటే వారి ఆరోగ్య పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంచ రాములు, మంగ వెంకటేశ్, శ్రీధర్ వర్మ, మంగ మధు, అందె పైలయ్య, తదితరులు ఉన్నారు.

# టిటిడిపి ఉత్తమ కార్యకర్తగా ఎంపిక కావడం అధృష్టంగా భావిస్తున్నా

★పార్టీ అధ్యక్షుడిచే అభినంధనలు అందుకున్న చింతలపల్లి గ్రామ టిటిడిపి కార్యకర్త పరమేష్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 26): రెండు తెలుగు రాష్ట్రాలలోని 70లక్షల కార్యకర్తల్లో తనకు ఉత్తమ కార్యకర్త పురస్కారం దక్కడం అధృష్టంగా భావిస్తున్నట్లు ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ తెలుగుదేశంపార్టీ కార్యకర్త పరమేష్ అన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు హాయం నుండి పార్టీ పై అభిమానంతో గోధుమ కలర్ షర్ట్ ధరిస్తూ మధ్యం, మాంసానికి దూరంగా వుంటూనే పార్టీ బలోపేతానికి కృషిచేసినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు ఉత్తమ టిటిడిపి కార్యకర్తగా ఎంపికైన పరమేష్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో టిడిపికి పూర్వవైభవం రావాలని గత 5యేండ్ల కాలంగా ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేసేవాడినని, తన పూజలు ఫలించి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపార్టీ నేతృత్వంలోని కూటమి అధికారంలోకి రావడం సంతోషాన్నిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఏ.పి ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ఆశయాలు, విజన్ పట్ల ప్రత్యేక గౌరవంతో పార్టీ కొరకు పనిచేసేవాడినని, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు జయంతిని పురస్కరించుకొని ఆమన్‌గల్ నుండి హైద్రాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వరకు పాదయాత్ర చేసినట్లు పరమేష్ వివరించారు. చంద్రబాబు నేతృత్వంలో రాబోవు రోజుల్లో తెలంగాణలో సైతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఉత్తమ టిడిపి కార్యకర్తగా ఎంపికైన తనను ఆదివారం హైద్రాబాద్‌లోని ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏ.పి ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అభినందించినట్లు పరమేష్ వివరించారు.